# రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం

గ్రౌండ్ ఫ్లోర్, వింధ్య సి – 4 బిల్డింగ్, ఐఐఐ – హెచ్ క్యాంపస్

గచ్చిబౌలి, హైదరాబాద్ – 500032, ఫోన్-040-23001830


---

## పత్రికా ప్రకటన  తేది: 07 Jul 14

రాజీవ్ గాంధీవై జ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం ఆరుసంవత్సరాల సమీకృత బి. టెక్. కోర్సులో 2014-2015 ప్రథమవిద్యాసంవత్సరమందు 2807 సీట్లలో ప్రవేశానికిగాను ఎంపికచేయబడిన అభ్యర్థుల జాబితా(ప్రత్యేక కాటగరీ మినహాయించి) మరియు 20% నిష్పత్తిలో వెయిటింగ్ అభ్యర్థుల జాబితాగల సిడీలను మాన్యులు శ్రీ గంటా శ్రీనివాసరావుగారు, ఆంధ్రప్రదేశ్ మానవవనరుల అభివృద్ధిశాఖామాత్యులు మరియు మాన్యులు శ్రీ జి.జగదీశ్వర్ రెడ్డిగారు తెలంగాణారాష్ట్ర విద్యాశాఖామాత్యులు తేదీ7-7-2014 ఉదయం 11గంటల 30 నిముషాలకు మాసబ్ టాంక్ ,హైదరాబాద్ వద్దనున్న జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ మరియు ఫైనార్ట్స్ విశ్వవిద్యాలయం లోని ఆడిటోరియంనందు విడుదల చేశారు.

భారతరాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణంగాను, ఆర్ జి యు కె టి చట్టం నిబంధన13(3) ప్రకారమూ మరియు ప్రభుత్వలేఖ 2934/EC/A1/2014-01, తేదీ17-5-2014 నందు ఇవ్వబడిన సూచనలప్రకారమూ 2014 విద్యాసంవత్సరం కౌన్సిలింగ్ కొరకు జిల్లాపరిషత్ పాఠశాలలు ,నాస్ రెసిడెన్షియల్ ప్రభుత్వపాఠశాలలు మరియు పురపాలకపాఠశాలలు 10 వ

తరగతి జిపిఎ కు 0.4 డిప్రెవేషన్ స్కోరు కలుపుకొని అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగింది.

ఓపన్ మరియు రిజర్వడ్ కాటగిరీలకు ఎంపికచేయబడిన అభ్యర్థులకు కౌన్సిలింగ్ 2014, జులై 23,24 తేదీలలో బాసర(అదిలాబద్ జిల్లా, తెలంగాణా), నూజివీడు (కృష్ణాజిల్లా ,ఆంధ్రప్రదేశ్), ఇడుపులపాయ(వై యస్ ఆర్ కడపజిల్లా,ఆంధ్రప్రదేశ్) ఆర్ జి యు కె టి ప్రాంగణాలలో నిర్వహించబడుతుంది . కౌన్సిలింగుకు పిలవబడిన అభ్యర్థులు ఆయా తేదీలందు అవసరమైన అన్ని ఒరిజినల్ సర్టిఫికేటులను తీసుకొని తప్పనిసరిగా హాజరుకావాలి. కౌన్సిలింగుకు హాజరుకాని అభ్యర్థులు ప్రవేశార్హతను కోల్పోతారు. మొదటి కౌన్సిలింగునందు బర్తీకాని సీట్లకు, 2014 జులై 27 తేదీన వెయిటింగ్ అభ్యర్థులకు కౌన్సిలింగు నిర్వహించబడుతుంది.

హైదరాబాదునందున్న ఆర్. జి .యు. కె .టి ప్రధానకార్యాలయంలో 2014 జులై 17,18 తేదీలలో ప్రత్యేక కాటగరీలు అనగా స్పోర్ట్స్, గేమ్స్, ఎన్ సి సి , సి ఎ పి మరియు పిహెచ్ లకుచెందిన అభ్యర్థులకు కౌన్సిలింగ్ జరపబడుతుంది ప్రవేశఫలితాలు విడుదల చేసినతర్వాత విశ్వవిద్యాలయం వెబ్ సైట్ లో పెట్టబడ్తాయి.

ఎంపికచేయబడిన అభ్యర్థులకు, వెయిటింగ్ అభ్యర్థులకు ఎస్.ఎమ్.ఎస్. మరియు పోష్టు ద్వారా సమాచారం తెలుపబడుతుంది.

<u>ఎంపికైన అభ్యర్థుల గణాంకాలు</u>

1.బాల బాలికల నిష్పత్తి వరుసగా **54.1503:45.849**

2.ఎంపికైన అభ్యర్థులు (జిల్లాపరిషత్ పాఠశాలలు ,నాన్ రెసిడెన్షియల్ ప్రభుత్వపాఠశాలలు మరియు పురపాలకపాఠశాలలు) **85.46%.**

3.ప్రయివేటు పాఠశాలలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు నుండి ఎంపికైన అభ్యర్థులు **14.54%**

4.గ్రామీణప్రాంతము నుండి ఎంపికైన అభ్యర్థులు **85.215** శాతం. పట్టణ ప్రాంతము నుండి ఎంపికైన అభ్యర్థులు **14.89%.**

5. దిగువనున్న పట్టిక లో ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల నుండి వేరువేరుగా ఆంధ్ర ,ఉస్మానియా, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయాల ప్రాంతాలవారిగా ఎంపికైన అభ్యర్థుల వివరాలు.

| కాటగరీ | ఓపన్ మెరిట్ కాటగరీ (రాష్ట్రస్థాయి) | ఆంధ్ర విశ్వవిద్యాలయం | ఉస్మానియా విశ్వవిద్యాలయం | శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం |
|---|---|---|---|---|
| ప్రభుత్వ | 419 seats (14.93%) | 873 seats (31.1%) | 626 seats (22.3%) | 481 seats (17.13%) |
| ప్రయివేటు మరియు ఇతరులు | 2 seats (.07%) | 129 seats (4.6%) | 233 seats (8.3%) | 44 seats (1.56%) |

మరిన్ని వివరాలకుయూనివర్సిటీ వెబ్ సైట్ **www.rgukt.in** ను చూడవచ్చు.